teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు ... తెలుగు దిన పత్రిక

తొలిసారి ట్విట్టర్ (ఎక్స్) లోకి
## అడుగుపెట్టిన ఏసీబీ
ఏసీబీ తెలంగాణ పేరుతో
ట్విట్టర్ ఖాతా ఓపెన్
ట్విట్టర్ వేదికగా ఫిర్యాదులు
చేయవద్దని సూచన

.. వివరాలు 2లో

ములుగు | సంపుటి : 02 | సంచిక : 349 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | సోమవారం | 22 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹ 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## వరకట్నం తీసుకోలేదని అఫిడవిట్ సమర్పించాలి

ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తరప్రదేశ్ సర్కార్ ఆదేశాలు

ప్రభుత్వ స్థాయి నుంచే వరకట్నం నియంత్రణకు చర్యలు

వరకట్నంపై కఠిన చర్యలు చేపడుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక దగ్గర వరకట్నం వేధింపుల బారినపడుతూనే ఉన్నారు మహిళలు. ఈ క్రమంలో ఉత్తరప్రదేశ్ సర్కారు కీలక నిర్ణయం తీసుకున్నది. ప్రభుత్వ స్థాయి నుంచే వరకట్నం నియంత్రణకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసే అధికారులు, ఉద్యోగులు ఇకపై వివాహాలు చేసుకునే సమయంలో వరకట్నం తీసుకోలేరు.

తీన్మార్ న్యూస్ వెబ్ డెస్క్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తమ వివాహ సమయంలో ఎలాంటి వరకట్నం తీసుకోలేదని నియామక అధికారికి అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. వివాహం జరిగిన తేదీ, సమయ తదితర వివరాలను తెలియజేస్తూ అఫిడవిట్

మిగతా 2 లో

# ఈదురుగాలులు.. వర్షాలు

రాగల నాలుగు రోజుల్లో రాష్ట్రంలో మోస్తారు వర్షాలు

ప్రభావిత జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ

ఉరుములు, ఈదురుగాలులతో ఉంటాయంటూ హెరించిన వాతావరణ కేంద్రం

తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ఆదివారం నుంచి సోమవారం ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, నల్గొండ,

మిగతా 2 లో

## మోదీ, కేసీఆర్ కుమ్మక్కుతో రాష్ట్రం బొందల గడ్డ అయింది

మోదీ దెబ్బకు ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ కుప్పకూలాయి

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేస్తున్నారు

బీజేపీ, బీఆర్ఎస్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆరోపణల హస్తం

మోదీ, కేసీఆర్ కుమ్మక్కై పదేళ్లలో తెలంగాణను బొందలగడ్డగా మార్చారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మోదీ దెబ్బకు దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ కుప్పకూలాయని విమర్శించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వాన్ని కూలుస్తామంటే లాగుల తొండలేసి కొట్టిపిస్తా అని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును బీజేపీ అవమానించింది. తెలంగాణలో ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు సీఎం రేవంత్ రెడ్డి.

భువనగిరి, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ పార్టీలను తుక్కుతుక్కుగా ఓడించాలని పిలుపునిచ్చారు సీఎం రేవంత్ రెడ్డి. కురుమ గొల్లలను కేసీఆర్ దారుణంగా మోసం

మిగతా 2 లో

## తెలంగాణ ఉద్యమంలో కష్టపడింది మేము

పేరు వచ్చింది మాత్రం కేసీఆర్ కా..?

మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ వాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఉద్యమంలో తాము కష్టపడితే పేరు కేసీఆర్ కు వచ్చిందని మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. 14 ఏళ్లు తెలంగాణ కోసం

మిగతా 2 లో

## కేసీఆర్ రోడ్ షోలకు ముహూర్తం ఫిక్స్

ఈ నెల 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభంకానున్న రోడ్ షోలు

.. వివరాలు 2లో

## ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్షపడటం ఖాయం

ఓటుకు నోటు కేసుపై రఘునందనరావు కీలక వ్యాఖ్యలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో ఓటుకు నోటు కేసు సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసుపై మరోసారి బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందనరావు కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలు మరోసారి రాజకీయంగా హాట్ టాపిక్‌గా మారాయి. ఈ కేసులో సీఎం రేవంత్‌రెడ్డికి సంబంధముందని ఈ కేసులో ఆయనకు శిక్షపడటం ఖాయమని అన్నారు. 2015లో ఓటుకి నోటు కేసు బయటకు వచ్చిందని మరీ అప్పటి నుంచి ఇప్పటి వరకు రేవంత్‌రెడ్డిను కాపాడింది ఎవరు? అని ప్రశ్నించారు. రేవంత్‌ను

మిగతా 2 లో

## గవర్నర్ టూ రాజకీయ గందరగోళంలోకి తమిళిసై

రీ పోలింగ్ జరపాలంటూ తమిళిసై సౌందరరాజన్ డిమాండ్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్ గా వ్యవహరించిన తమిళనాడు బీజేపీ నేత తమిళిసై సౌందరరాజన్ ఒక వెలుగు వెలిగింది. కేసీఆర్ ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ప్రజాదర్బార్ కు తలుపులు తెరిచి సంచలనం రేపింది. కేసీఆర్ ప్రభుత్వ పలు

మిగతా 2 లో

## రేవంత్ వ్యవహరంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

రేవంత్‌రెడ్డి అనాగరిక భాష మాట్లాడుతున్నారు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద

హైదరాబాద్, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): సీఎం రేవంత్ రెడ్డి అనాగరిక భాష మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద ఆరోపించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో

మిగతా 2 లో

## కాంగ్రెస్ హయాం స్కామ్‌ల మయం

ఎమ్మార్పీఎస్ అభ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపనలు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ హయాం మొత్తం స్కామ్‌లేనని ఎమ్మార్పీఎస్ అభ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఆదివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ, బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో అరుణ గెలుపు బాధ్యత ఎమ్మార్పీఎస్ తీసుకుంటుదని తెలిపారు. షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ కోసం ప్రధానిమంత్రి నరేంద్రమోదీ భరోసాను ఇవ్వడం

మిగతా 2 లో

# ఈదురుగాలులు.. వర్షాలు

**మొదటి పేజీ తరువాయి**

సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. సోమవారం నుంచి మంగళవారం వరకు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు నిజామాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డిలో వానలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్‌తో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# మోదీ, కేసీఆర్ కుమ్మక్కుతో రాష్ట్రం బొందల గడ్డ అయింది

**మొదటి పేజీ తరువాయి**

చేశారని గెలిచే సీటును కేసీఆర్ కుటుంబ సభ్యులకు, ఓడే సీటు గొల్లకురుమలకు ఇచ్చాడని అన్నారు.రాబోయే రోజుల్లో గండమల్ల, మూసీ ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్య తనది సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. యాదాద్రి పేరును మళ్లీ యాదగిరిగుట్టగా మారుస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కష్టపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ నిర్ణయం, ప్రత్యేక పరిస్థితుల్లో నాకు ముఖ్యమంత్రి పదవి ఇచ్చిన్రు. ఈపదవిని బాధ్యతగా చూశాను తప్పా.. ఏనాడు అహంకారంతో కుర్చీలో కూర్చోలేదని రేవంత్ రెడ్డి అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధి కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తున్నానని చెప్పారు. అరవై ఏళ్ల ఆకాంక్ష, 1200 మంది విద్యార్థుల బలిదానంతో వచ్చిన తెలంగాణ పదేళ్ల పాటు కేసీఆర్ గడిలో బందీ అయిందన్నారు. ఇది చూసి తెలంగాణ తల్లి కన్నీళ్లు పెడుతుంటే.. కాంగ్రెస్ కార్యకర్తలు ఏకమై తెలంగాణ తల్లికి విముక్తి కలిగించారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి శిక్షపడటం ఖాయం

**మొదటి పేజీ తరువాయి**

ఈ కేసులో దేవుడు కూడా కాపాడలేరని అన్నారు. కేసీఆర్, రేవంత్ కుటుంబాల మధ్య సంబంధాలు ఉన్నాయని ఆరోపించారు. అందుకే మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేయట్లేదన్నారు. కాంగ్రెస్‌కి హామీలు ఇచ్చి మర్చిపోవడం అలవాటేనని విమర్శించారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో కూడా కాంగ్రెస్ హామీలు ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. పోలవరానికి ఆ రోజే జాతీయ హోదా ఇవ్వాల్సిందని ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. ఒక్క రాష్ట్రంలో ప్రాజెక్ట్‌కి జాతీయ హోదా ఇచ్చి రెండో రాష్ట్రానికి ఇవ్వకపోవడం ఏంటి.. అని ప్రశ్నించారు. దుబ్బాకకు తాను ఏం చేశానో పుస్తకం తయారు చేసి ఆ నియోజకవర్గంలో 75వేల మందికి పంపిణీ చేస్తానని అన్నారు. దుబ్బాకలో ఓడిపోయిన రఘునందనరావు మెదక్‌లో పనికి వస్తారా.. అని హరీష్ రావు, రేవంత్ మాట్లాడుతున్నారని చెప్పారు. కామారెడ్డిలో ఓడిపోయిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రేపటి నుంచి బస్సు యాత్ర ఎలా చేపడతారు.. అని నిలదీశారు. 2018లో కొడంగల్‌లో ఓడిన రేవంత్ మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేయలేదా.. అని ప్రశ్నించారు. రేవంత్ క్యాబినేట్‌లో బీసీలు ఎంత మంది ఉన్నారు.. అని నిలదీశారు. కాంగ్రెస్‌లో మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన ముదిరాజు బిడ్డకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజధాని హైదరాబాద్‌కి దుబ్బాక ఎంత దూరమో కొడంగల్ కూడా అంతే దూరమని ఆ విషయం సీఎం రేవంత్ మర్చిపోవద్దని సూచించారు. తెలంగాణలో బీజేపీకి డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని జోస్యం చెప్పారు.

బీజేపీకి డబుల్ డిజిట్ వస్తే తెలంగాణలో జరిగే పరిణామాలు ఏ విధంగా ఉంటాయో రేవంత్‌కి బాగా తెలుసునని హెచ్చరించారు. కేసీఆర్, రేవంత్ తెలంగాణకు హాని చేసే వ్యక్తులని మండలించారు. వెంకట్రామిరెడ్డి దగ్గర డబ్బులు ఉండొచ్చు కానీ తనకంటే ఎక్కువ చదువుకున్నోడు కాదని అన్నారు. కేసీఆర్ గురించి మూడు ముక్కల్లో చెప్పాలంటే ఆర్భాటం, ఆరంభం, అంతమని సెటైర్లు గుప్పించారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి తప్పు చేశారని ఆయన చేతిలోనే పార్టీ అంతమయ్యే అవకాశం ఉందని దెప్పిపొడిచారు. కాంగ్రెస్ సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్ చేసిన తప్పిదం వల్లే 10 ఏళ్లు బీఆర్ఎస్ బతికిందని గుర్తుచేశారు.

భస్మాసుర హస్తాన్ని ఆయన తలపై ఆయనే పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. ఉద్యమ సమయంలో కేసీఆర్‌కు 50 ఏళ్లని ఇప్పుడు 70 ఏళ్లు అని%ఎ%అప్పటికి ఇప్పటికీ చాలా తేడా ఉంటుందని రఘునందన్‌రావు అన్నారు.

# గవర్నర్ టూ రాజకీయ గందరగోళంలోకి తమిళిసై

**మొదటి పేజీ తరువాయి**

సిఫార్సులను పక్కనపెట్టి కోర్టుకు వెళ్లే పరిస్థితి తీసుకువచ్చింది. కేసీఆర్ ప్రభుత్వం సిఫార్సు చేసిన దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణలను ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేయగా దానిని తిరస్కరించడం, తమిళిసై నిర్ణయాన్ని కోర్టు తప్పుపట్టడం సంచలనంగా మారింది. ఆ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం సిఫార్సు చేసిన కోదండరాం, అమీర్ అలీఖాన్ లను ఆమోదించడం వివాదంగా మారింది. ఈ కేసు ఇప్పటికీ కోర్టులో పెండింగులో ఉంది. ఈ పరిస్థితుల్లో లోక్ సభ ఎన్నికలు వచ్చాయి. గవర్నర్ పదవికి రాజీనామా చేసి తమిళిసై బీజేపీ తరపున తమిళనాడు నుండి చెన్నై సౌత్ లోక్ సభ స్థానం నుండి ఎంపీ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఎన్నో నిర్ణయాలను, ప్రభుత్వ సిఫార్సులను పక్కనపెట్టి, ఆదేశించాల్సిన స్థాయిలో ఉండి, వ్యతిరేకించిన తమిళిసై ఇప్పుడు ఎన్నికల కమీషన్ ను చిన్న చిన్న అవసరాల కోసం అభ్యర్థించే పరిస్థితిలో ఉండడం గమనార్హం. సౌత్ చెన్నై నియోజకవర్గంలోని 122వ వార్డు 13 నెంబర్ పోలింగ్ కేంద్రంలో రీ పోలింగ్ జరపాలని బీజేపీ అభ్యర్థి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం పోలింగ్ జరుగుతుండగా మైలాపూరు శాసనసభ నియోజకవర్గం పరిధిలో ఉన్న 122వ వార్డు ఆస్టిన్‌నగర్‌లోని 13వ నెంబర్ పోలింగ్ కేంద్రంలో సాయంత్రం 5.30 గంటల సమయంలో ప్రభు, అరుణ్ తదితరులు 50 మంది చొరబడి బీజేపీ ఏజెంట్లు గోవింద్ సహా పలువురిపై దాడి చేసి తరిమికొట్టి బూత్ స్వాధీనం చేసుకుని నకిలీ ఓట్లు వేశారని ఆరోపించారు. 13, 15, 17 నెంబర్ పోలింగ్ కేంద్రాల్లోనూ ఆ దుండగులు ఉదయం నుంచే నకిలీ ఓట్లు వేశారని, ఇక చోళింగనల్లూరు ప్రాంతంలో వందల సంఖ్యలో ఓటర్ల పేర్లు తొలగించినట్లు తమకు తెలిసిందని, టి.నగర్‌లోని 199, 200, 201, 202 వార్డులలోనూ వేల సంఖ్యలో ఓటర్ల పేర్లను తొలగించారని తమిళిసై ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకప్పుడు శాసించిన తమిళిసై ఇప్పుడు యాచించడం యాదృచ్ఛికమే అని భావించాలి.

# తొలిసారి ట్విట్టర్ (ఎక్స్) లోకి అడుగుపెట్టిన ఏసీబీ

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): కరప్షన్ ఫ్రీ తెలంగాణ దిశగా రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) మరో కీలక నిర్ణయం తీసుకుంది. రోజు రోజుకు సోషల్ మీడియా వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో ఏసీబీ తొలిసారి ట్విట్టర్ (ఎక్స్) లోకి అడుగుపెట్టింది. శనివారం ఏసీబీ తెలంగాణ పేరుతో అధికారికంగా ట్విట్టర్ ఖాతా తెరిచింది. ఏసీబీ డీజీ సీవీ ఆనంద్ ప్రొఫైల్ ఫోటోతో ఉన్న ఈ అకౌంట్ లో తొలిపోస్ట్ చేసిన ఏసీబీ ఫిర్యాదులను ట్విట్టర్ వేదికగా చేయవద్దని సూచించింది. టోల్ ఫ్రీ నెంబర్ 1064 లేదా వాట్సాప్ నెంబర్ 9440446106 లేదా %ఎస్త్రబ్ఖిఎఎవ్‌వశ్రీఖిఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఐఅ% ద్వారా ఫిర్యాదులు చేస్తే అవినీతి అధికారులను పట్టుకోవచ్చని సూచించింది. ఒక వేళ ట్విట్టర్ ద్వారా ఫిర్యాదులు చేస్తే అవినీతి పరులు జాగ్రత్త పడే అవకాశం ఉందని పేర్కొంది. కాగా ఏసీబీ ప్రారంభించిన అధికారిక ఖాతాకు నెటిజన్ల నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. పలువురు నెటిజన్లు ఏసీబీ అధికారుల ఈ ప్రయత్నాన్ని ప్రశంసిస్తుంటే డీజీ ఆనంద్ కుమార్ నిర్ణయం చాలా బాగుందని తమ అభిప్రాయాలను కామెంట్ రూపంలో తెలియజేస్తున్నారు. కాగా ఇటీవల ఏసీబీ డీజీగా బాధ్యతలు స్వీకరించిన సీపీ ఆనంద్ శాఖ పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అనేక చోట్ల రెయిట్స్ నిర్వహిస్తూ అవినీతి అధికారులను అరెస్ట్ చేస్తున్న ఏసీపీ తాజాగా సోషల్ మీడియాను సైతం ఉపయోగించుకోవడం ఆసక్తిగా మారింది.

# వరకట్నం తీసుకోలేదని అఫిడవిట్ సమర్పించాలి

**మొదటి పేజీ తరువాయి**

సమర్పించాల్సిందే. దీనికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు అఫిడవిట్ ఇవ్వడాన్ని స్వాగతించాయి. తాము కట్నం తీసుకోబోమని విద్యార్థులతో పాటు ఇతరులను కూడా చైతన్యపరుస్తామని సంఘాలు తెలిపాయి. ఉత్తరప్రదేశ్ వరకట్న నిషేధ నియమాలు-2004 కఠినంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి అఫిడవిట్ తీసుకోవాలని మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ సందీప్ కౌర్ అన్నిశాఖ అధిపతులకు సూచనలు చేశారు. ఇందు కోసం నిర్ణీత ఫార్మాట్‌లో అఫిడవిట్‌ను నింపాల్సి ఉంటుంది. అందులో పెళ్లి సమయంలో, ఆ తర్వాత కట్నం తీసుకోలేదని తెలుపాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఉపాధ్యాయ సంఘాలు అఫిడవిట్ ఇవ్వడాన్ని స్వాగతించాయి. తాము కట్నం తీసుకోబోమని విద్యార్థులతో పాటు ఇతరులను కూడా చైతన్యపరుస్తామని సంఘాలు తెలిపాయి. ఉత్తరప్రదేశ్ వరకట్న నిషేధ నియమాలు-2004 కఠినంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి అఫిడవిట్ తీసుకోవాలని మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ సందీప్ కౌర్ అన్నిశాఖ అధిపతులకు సూచనలు చేశారు. ఇందు కోసం నిర్ణీత ఫార్మాట్‌లో అఫిడవిట్‌ను నింపాల్సి ఉంటుంది. అందులో పెళ్లి సమయంలో, ఆ తర్వాత కట్నం తీసుకోలేదని తెలుపాల్సి ఉంటుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేతలు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలను ప్రతి ఉపాధ్యాయుడు పాటిస్తారని విద్యార్థులతో పాటు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. వరకట్నం సమాజానికి శాపంగా పరిణమించిందని ఎంతో మంది అమాయక యువతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు ఎడ్యుకేషనల్ ఫెడరేషన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ జ్యోతిప్రకాశ్. బాలికలకు చదువు నేర్పించాలని ఉపాధ్యాయ నేతలు సూచిస్తున్నారు. వాస్తవానికి 1999లో వరకట్న నిషేధ నియమాలను యూపీ ప్రభుత్వం రూపొందించింది. ఆ తర్వాత మార్చి 31, 2004న నియమాలను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నది. ప్రత్యేకంగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన నియామకం సమయంలో వివాహం జరిగిన సమయంలో ఎలాంటి కట్నం తీసుకోలేదని తెలుపుతూ అపాయింట్‌మెంట్ అథారిటీకి అఫిడవిట్ అందించాలని రూల్-5లో స్పష్టం చేసింది. గతంలోనూ అఫిడవిట్ కోరిన సందర్భాలున్నాయి. తాజాగా ప్రభుత్వం మరోసారి ఉద్యోగుల నుంచి అఫిడవిట్ కోరింది.

# కేసీఆర్ రోడ్ షోలకు ముహూర్తం ఫిక్స్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మొట్టమొదటి సీఎం కేసీఆర్ రోడ్ షోలకు ముహూర్తం ఫిక్స్ అయింది. ఈ నెల 24 నుంచి తెలంగాణ మొట్టమొదటి సీఎం కేసీఆర్ రోడ్ షో ప్రారంభం కానుంది. అయితే తాజాగా కేసీఆర్ రోడ్ షో రూట్ మ్యాప్ ఫైనల్ చేశారు.

కెసిఆర్ రోడ్ షో
న్బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షోల షెడ్యూల్
1వ రోజు 24-04-2024
1. మిర్యాల గూడ రోడ్ షో - 05.30
2. సూర్యాపేట రోడ్ షో - 07.00 (రాత్రి బస)
2వ రోజు 25-04-2024
భువనగిరి రోడ్ షో - 06.00 (రాత్రి బస) ఎర్రవల్లిలో
3వ రోజు 26 -04-2024
మహబూబ్ నగర్ లో రోడ్ షో %- 06.00
మహబూబ్ నగర్ (రాత్రి బస)
4వ రోజు 27-04-2024
నాగర్ కర్నూల్ రోడ్ షో %- 06.00
5వ రోజు 28-04-2024
వరంగల్ రోడ్ షో %- 06.00
వరంగల్ (రాత్రి బస)
6వ రోజు 29-04-2024
ఖమ్మం రోడ్ షో %- 06.00 (రాత్రి బస)
7వ రోజు 30-04-2024
1. తల్లాడ లో రోడ్ షో %- 05.30
2. కొత్తగూడెం లో రోడ్ షో - 06.30
కొత్తగూడెంలో (రాత్రిబస)
8వ రోజు 01-05-2024
మహబూబాబాద్ రోడ్ షో - 06.00
%వరంగల్ లో (రాత్రి బస)
9వ రోజు 02-05-2024
జమ్మికుంట రోడ్ షో - 06.00
%వీణవంకలో (రాత్రి బస)
10వ రోజు 03-05-2024
రామగుండం రోడ్ షో - 06.00
%రామగుండంలో రాత్రిబస
11వ రోజు 04-05-2024
మంచిర్యాల రోడ్ షో - 06.00
%కరీంనగర్ లో (రాత్రి బస)
12వ రోజు 05-05-2024
జగిత్యాల రోడ్ షో - 06.00
%జగిత్యాలలో (రాత్రి బస)
13వ రోజు 06-05-2024
నిజామాబాద్ రోడ్ షో - 06.00
%లావీ
%నిజామాబాద్ లో (రాత్రి బస)
14వ రోజు 07-05-2024
1. కామారెడ్డి రోడ్ షో - 05.30
%లావీ
%2. మెదక్ రోడ్ షో - 07.00
%లావీ
మెదక్ లో (రాత్రి బస)
15వ రోజు 08-05-2024
1. నర్సాపూర్ రోడ్ షో - 05.30
%లావీ
%2. పటాన్ చెరువు రోడ్ షో - 07.00
ఎర్రవెల్లి లో (రాత్రి బస)
16వ రోజు 09-05-2024
కరీంనగర్ రోడ్ షో - 06.00
%లావీ
కరీంనగర్ లో (రాత్రి బస)
17వ రోజు 10-05-2024
1. సిరిసిల్ల రోడ్ షో - 05.00
2. సిద్దిపేట బహిరంగ సభ - 06.30
హైదరాబాద్ లో (రాత్రి బస)

# కాంగ్రెస్ హయాం స్కామ్‌ల మయం

**మొదటి పేజీ తరువాయి**

సంతోషకరమని చెప్పారు. మోదీ ఎస్సీ వర్గీకరణ హామీని నిలబెట్టుకుంటారని తాను విశ్వసిస్తున్నానని తెలిపారు. ప్రధాని మోదీతోనే తమ జాతి, ఈ దేశ సంక్షేమం ఆధారపడి ఉందన్నారు. మాదిగల వర్గీకరణ కోసం ఎందరో రాజకీయ నాయకులను కలిశామని గుర్తుచేశారు. కాంగ్రెస్ ఎస్సీ వర్గీకరణ విషయంలో మాదిగలను మోసం చేసిందని విరుచుకుపడ్డారు. 2013లో ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ ఇచ్చినమాట నిలుపుకోకుండా మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు పార్లమెంట్‌లో బిల్లు పెట్టలేదని ప్రతిపక్షంలో ఉండి కూడా ఆ పార్టీ మాదిగలను మోసం చేసిందన్నారు. మాట ఇస్తే నిలుపుకునే వారిలో మోదీని మించినోళ్లు లేరని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని అయోధ్య రామ మందిరం నిర్మాణం, 371 ఆర్టికల్ రద్దు, అగ్రకులాలకు రిజర్వేషన్ ఇలా ఎన్నో అమలు చేశారని అభివర్ణించారు. అందుకే మోదీ మాటపై తమకు నమ్మకం ఉందన్నారు. ప్రధాని మోదీ మాదిగల సమస్యలు వినేందుకు తమ వద్దకే వచ్చారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్‌కు తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారని అన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని అయినా మాదిగలకు న్యాయం జరగదన్నారు. మోదీ ప్రధాని అయితేనే ఎస్సీ వర్గీకరణ జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పుడు మోదీ హయాంలో ఏ స్కామ్ వెలుగు చూసినా జైలుపాలేనని హెచ్చరించారు. రాహుల్ గాంధీని మాదిగలు విశ్వసించలేమని చెప్పారు. మాదిగలను ముఖ్యమంత్రిని చేస్తానని నమ్మించి మోసం చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ని నమ్మబోమని అన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో 70 శాతం ఉన్న మహబూబ్‌నగర్‌లో ఒక్క సీటు కూడా కాంగ్రెస్ ఎందుకు కేటాయించలేదని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు.

# రూబీ రెడ్ నుండి కాషాయ రంగుకు మారిన దూరదర్శన్ లోగో

**జాతీయ రాజకీయాల్లో మరో వివాదం తీవ్ర దుమారం**

**ఖంగుతిన్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ**

**రాజకీయ విమర్శలకు దారి తీసిన ప్రభుత్వ ఛానల్ కాషాయ రంగు**

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): జాతీయ రాజకీయాల్లో మరో వివాదం తీవ్ర దుమారం రేపింది. ప్రభుత్వ ఛానల్‌కు కాషాయ రంగు మారడంతో తీవ్ర వివాదాస్పదమైంది. ఈ వ్యవహారం రాజకీయ విమర్శలకు దారి తీసింది. ముఖ్యంగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఖంగుతిన్నారు. చానల్ రంగు మారడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ యాజమాన్యంలో ప్రసార భారతి కొనసాగుతున్న విషయ తెలిసిందే. దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో చానల్ రంగు మారింది. దూరదర్శన్ లోగో రూబీ రెడ్ నుంచి కాషాయ రంగుకు మారింది. ఛానల్ రంగు మారడాన్ని ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. పార్టీ రంగును ప్రభుత్వ చానల్‌కు అద్దడాన్ని ప్రశ్నిస్తున్నారు. 'చానల్ రంగు మారడం చూసి ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యా. ఇది పూర్తిగా అనైతికం, చట్టవిరుద్ధం అని తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వ చానల్ రంగు మారడం విస్మయానికి గురి చేసింది. ప్రజలు ఎన్నికల్లో బిజీగా ఉన్న సమయంలో దూరదర్శన్ లోగో రంగు మార్చడాన్ని ఎన్నికల సంఘం ఎలా అనుమతి ఇచ్చింది? వెంటనే దూరదర్శన్ లోగో రంగును పాత రంగులోకి మార్చాలి. కాషాయ రంగుకు బీజేపీతో సంబంధం ఉందని ఎన్నికల సమయంలో ఇలా చేయడం సరికాదు అని అన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో కష్టపడింది మేము

**మొదటి పేజీ తరువాయి**

పోరాడామని వైద్యఆరోగ్యశాఖ మంత్రిగా ప్రాణాలు పణంగా పెట్టి పేషంట్ల మధ్య తిరిగిన బిడ్డను నేను అన్నారు. ఆదివారం కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడిన ఆయన రాజకీయాల్లో ఇప్పుడు బీఆర్ఎస్ ఇర్రెలవెంట్ అన్నారు. ఎవరు ఎటుపోతే నాకేంటి నేను సీఎం అయితే చాలునా పార్టీ అధికారంలోకి వస్తే ఎలా చాలు అని రేవంత్ రెడ్డి అడ్డమైన ప్రకటనలు చేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారెంటీలు 66 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆ పార్టీకి నీతి జాతి లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు మల్కాజిగిరికి ఏం చేస్తారో అడగాలన్నారు. రియల్ ఎస్టేట్ చేస్తే చేసుకోమనండి. ఈ రాజకీయాలు వారికి ఎందుకని ప్రశ్నించారు. ఎవరికి తలవంచకుండా ప్రజల బాగు ఎజెండాగా బ్రతుకుతున్నామని, మల్కాజిగిరి సంపూర్ణ అభివృద్ధి ఒక్క బీజేపీతోనే సాధ్యమన్నారు. శషభిషలకు ఆస్కారం లేకుండా తనను సంపూర్ణంగా ఆశీర్వదించాలని కోరారు. మోదీ కంటే ముందు దేశంలో 3 ఎయిమ్స్ ఉంటే ఈ పదేళ్లలో 16 ఎయిమ్స్ వచ్చాయని దేశానికి ఏం చేశారని కాంగ్రెస్ వారు ఓటు అడుగుతారని నిలదీశారు. ఆ పార్టీకి ఓటు అడిగే నైతికత లేదన్నారు. ప్రధాని మోదీ ఎప్పుడు అలవికాని హామీలు ఇవ్వలేదని, ఆయన బ్రతికితే దేశం కోసం బ్రతుకుతున్నారు చనిపోతే దేశంకోసం చనిపోతారన్నారు. కోల్పోయిన రామాలయాన్ని తిరిగి నిర్మించి దేశానికి ఉన్న అరిష్టాన్ని తొలగించిన నాయకుడు మోదీ అన్నారు. మోదీ నాయకత్వంలోనే దేశం పురోభివృద్ధి చెందుతుందని 2014లో 273 సీట్లతో సంకీర్ణ రాజకీయాలకు స్వస్తిపలికిన నాయకుడు మోదీ అన్నారు. ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యేగా గెలిచి సీఎంగా ఎంపీగా గెలిచి పీఎంగా బాధ్యతలు చేపట్టిన వ్యక్తి మోదీనే అని ఇది చాలా అరుదైన విషయం అన్నారు. అప్పులు తెస్తే తప్ప గడవని భారతదేశ ఆర్థిక వ్యవస్థను 11వ స్థానం నుండి 5 స్థానానికి తీసుకువచ్చిన ఘనత మోదీదన్నారు.

# రేవంత్ వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తాం

**మొదటి పేజీ తరువాయి**

మాట్లాడుతూ ప్రజలకు ఏం చేస్తారో చెప్పకుండా తమ నాయకులను రేవంత్ తిడితే ఓట్లు పడవని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే మొహంలేక ఫ్రస్ట్రేషన్‌తో రేవంత్ మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ప్రజలు రేవంత్‌ను నమ్మక పోవడంతో దేవుళ్లపై ఒట్టు వేస్తున్నారని విమర్శించారు. సీఎం హోదాలో ఉండి దేవుళ్లను ఓట్లకు వాడుకుంటున్నారని విరుచుకుపడ్డారు. రేవంత్ వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులే రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. రైతులు బాధల్లో ఉంటే సీఎం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. కరెంట్ కోతలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సీపీఎం కార్యాలయానికి వెళ్తే కరెంట్ లేదని ఎద్దేవా చేశారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే రేవంత్ తమను తిడుతున్నారని ధ్వజమెత్తారు. ముందు ఆయన తిట్ల పురాణం ఆపి ఒట్టేసి చెప్పిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను కలిస్తే రాజకీయాలకు వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇది దుర్మార్గం, సరైన పద్ధతి కాదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రియల్ ఎస్టేట్ కుదేలైందని చెప్పారు. బిల్డింగ్స్ నిర్మాణానికి ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎందుకు నిర్మాణ అనుమతులు ఇవ్వట్లేదని అడిగారు. అక్యూపెన్సీ సర్టిఫికెట్ ఎందుకు ఇవ్వడం లేదని నిలదీశారు.అనుమతులు అడిగితే డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఎమ్మెల్యే వివేకానంద ఆరోపించారు.

# ఏ వయసు వారైనా హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకోవచ్చు

**అందరికి ఇన్సూరెన్స్ వెసులుబాటు కల్పించిన ఐఆర్డీయే**

**ఏప్రిల్ 1 నుండి ఈ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు ఐఆర్డీయే ప్రకటన**

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 21 (తీన్మార్ న్యూస్): ఈ మధ్య కాలంలో జనాల్లో హెల్త్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాధాన్యత పెరుగుతోంది. కరోనా నేర్పిన పాఠం, లేక జనాల్లో పెరుగుతున్న హెల్త్ కాన్షియస్ నెస్ కావచ్చు. ఇటీవలి కాలంలో హెల్త్ ఇన్సూరెన్స్ కి డిమాండ్ మాత్రం పెరిగిందనే చెప్పాలి. అయితే 65ఏళ్ళ లోపు వారు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకోవాలంటే చాలా రిస్ట్రిక్షన్స్ ఉంటాయి. కానీ ఐఆర్డీయే తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఇకపై ఏ వయసు వారైనా హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకునే వెసలుబాటు వచ్చింది. ఐఆర్డీయే తీసుకున్న తాజా నిర్ణయం ఏప్రిల్ 1 నుండి అందుబాటులోకి వచ్చింది. హెల్త్ ఇన్సూరెన్స్ విషయంలో ఉన్న ఏజ్ రిస్ట్రిక్షన్స్ ఎత్తేయాలని, వయోభేదం లేకుండా అందరికీ హెల్త్ ఇన్సూరెన్స్ చేసుకునే అవకాశం ఇవ్వాలని తెలిపింది. అయితే, ఈ విషయంలో ఐఆర్డీయే కొన్ని సూచనలు కూడా చేసింది. దీంతో పాటు వెయిటింగ్ పీరియడ్ ని 48నెలల నుండి 36నెలలకు తగ్గించింది.